భారతికి ఇల్లు, ఉద్యోగం ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

వ్యవసాయ కూలి పనులు చేస్తూ పిహెచ్‌డి పూర్తి చేసి ఆదర్శంగా నిలిచిన భారతికి ప్రభుత్వం సొంతింటిని మంజూరు చేసి, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడదల చేశారు. పేదరికాన్ని జయంచి ఉన్నత విద్యనభ్యసించిన భారతి సమాజానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆమెకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. పేద, దళిత, గిరిజన ఆడపిల్లల్లో చదువును ప్రోత్సహించడానికి భారతిని ఆదర్శంగా ప్రభుత్వం ప్రచారం చేయాలన్నారు. చదువు ఖరీదైన సరుకుగా మారిన ఈరోజుల్లో ఆమె సాధించిన కషి గొప్పదన్నారు. అందుకు కారణమైన కుటుంబ సభ్యులను, అధ్యాపకులను అభినందించాలన్నారు. ఆమె తల్లి గుత్తిలో సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పడిన జెడ్.వీరారెడ్డి కాలనీలో నివాసం ఉంటుందని తెలియజేశారు.

టమోటా..ఒక రోజు ముచ్చటే..!

24 గంటల్లోనే ఆగిన సబ్సిడీ విక్రయాలు

ఖాళీగా ఉన్న సబ్సిడీ టమోటా విక్రయ కేంద్రం

ఆర్భాటంగా ప్రారంభించిన సబ్సిడీ టమోటా విక్రయకేంద్రం ఒక రోజు ముచ్చటగానే మిగిలింది. టమోటా ధరలు అధికంగా ఉండడంతో ప్రజలకు రూ.50కే సబ్సిడీతో అందిస్తామని చెప్పి ఆర్భాటంగా అనంతపురం నగరంలోని పిఆర్‌పి రైతుబజార్‌లో సబ్సిడీ టమోటా విక్రయ కేంద్రాన్ని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన ప్రారంభించారు. ఆరోజు అలా ఇచ్చి మరుసటి రోజు నుంచే కేంద్రాన్ని ఖాళీగా ఉంచేశారు. ప్రస్తుతం ఈ కేంద్రం టమోటాలు లేకుండా ఖాళీగా ఉంది. తగినన్ని టమోటాలను అందుబాటులో పెట్టుకోకుండా కొన్ని బాక్సుల్లో తీసుకొచ్చి ఒకరోజు విక్రయాలతో సరిపెట్టారు. టమోటాల కోసం రైతుబజార్‌కు వచ్చిన వినియోగదారులు కేంద్రం ఖాళీగా ఉండడంతో నిరాశతో వెనుదిరిగారు. ఒక రోజు ముచ్చటకి ఇంత ఆర్భాటం ఎందుకు చేయాలంటూ నిట్టూర్పు విడిచారు.

ప్రజాశక్తి -అనంతపురం

పోలీసులకు దేహదారుడ్యం ముఖ్యం : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం

పోలీసులకు దేహదారుడ్యం చాలా ముఖ్యమని ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. నంతపురం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం నాడు అనంతపురం, అనంతపురం రూరల్ సబ్ డివిజనన్ల సిబ్బంది, ఏఆర్ సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ, హోంగార్డుల పరేడ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలన్నారు. ప్రజలతో మంచి సంబంధాలు ఉండాలన్నారు. ఆరోగ్యం మెరుగదల, ఫిజికల్ ఫిట్నెస్ కోసం ప్రతిరోజూ వ్యాయామం చేయాలన్నారు. ఆరోగ్యంతో పాటు మానసికంగా దఢంగా ఉంటేనే విధుల్లో సమర్థవంతంగా పని చేయవచ్చని సూచించారు. ఆతర్వాత ఎఆర్, స్పెషల్ పార్టీ, హోంగార్డులతో ముఖాముఖిగా మాట్లాడారు. వారి విధులు, సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు పాల్గొన్నారు.

◆ అంతటా చిరుజల్లులే
◆ కనిపించని తుఫాన్ ప్రభావం
◆ సన్నగిల్లుతున్న ఖరీఫ్ ఆశలు

పదునెక్కని నేల..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తుపాను ప్రభావంతో అంతటా విస్తారంగా వర్షాలు పడుతున్నప్పటికీ ఉమ్మడి అనంతపురం జిల్లాలో మాత్రం ఇప్పటికీ పదునవలేదు. సగానికిపైగా మండలాల్లో వర్షాభావ పరిస్థితులే కొనసాగుతున్నాయి. గతేడాది ఇదే సమయానికి జిల్లాలో మంచి వర్షాలే నమోదయ్యాయి. ఈసారి జూన్ ప్రారంభం నుంచి వర్షభావ పరిస్థితులే ఉంటూ వస్తున్నాయి. ఇప్పటికీ రైతులు వర్షం కోసం ఆకాశం వైపు చూడక తప్పడం లేదు. చాలా మండలాల్లో ఖరీఫ్ పంట విత్తనాలు వేయని పరిస్థితి నెలకొంది.

40 మండలాల్లో వర్షాభావం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం 63 మండలాలుంటే 40 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయి. అనంతపురం జిల్లా 31 మండలాలుంటే 20 మండలాల్లో వర్షాభవం ఉంది. శెట్టూరులో అత్యధికంగా 60 శాతం వర్షపాతం లోటుంది. సాధారణ వర్షపాతం ఈ మండలం పరిధిలో 79 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 31.1 మిల్లీమీటర్లు నమోదయ్యింది. ఇవే కాకుండా కళ్యాణదుర్గం, యాడికి, వజ్రకరూరు మండలాల్లో 50 శాతానికిపైగా వర్షపాతం లోటుంది. గతేడాది ఇదే సమయానికి సాధారణ వర్షపాతం నమోదయ్యింది. గతేడాది జూన్ నెలలో అనంతపురం జిల్లాలో 61.5 మిల్లీమీటర్లు సాధారణ వర్షపాతం అయితే 82.5 మిల్లీమీటర్లు సాధారణం కంటే ఎక్కువగా పడింది. కాని ఈ నెల ఇప్పటికి 45.8 మిల్లీమీటర్లు మాత్రమే నమోదయ్యింది. ఇక జులై నెలలో 42.7 మిల్లీమీటర్లకుగానూ 21 మిల్లీమీటర్లు మాత్రమే పడింది. గతేడాది ఇదే సమయానికి 29.9 మిల్లీమీటర్లు నమోదయింది. సత్యసాయి జిల్లాలో 32 మండలాలకుగానూ 20 మండలాల్లో వర్షాభావం నెలకొంది. అందులో ఎనిమిది మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 12 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.

ఖరీఫ్‌పై తీవ్ర ప్రభావం

వర్షాభావ పరిస్థితుల ప్రభావం ఖరీఫ్ సాగుపై పడింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణ సాగు 16 లక్షల ఎకరాలయితే ఇప్పటి వరకు సాగైంది కేవలం 2.63 లక్షల ఎకరాల్లోనే అంటే సాదారణ సాగులో 16 శాతం మాత్రమే విత్తనం పడింది. అందులో అనంతపురం జిల్లాలో 1.59 లక్షల ఎకరాలయితే, సత్యసాయి జిల్లాలో 1.04 లక్షల ఎకరాల్లో సాగైంది. ప్రధాన పంట అయిన వేరుశనగ అనంతపురం జిల్లాలో 60 వేల ఎకరాల్లో వేరుశనగ సాగవగా, సత్యసాయి జిల్లాలో 86 వేల ఎకరాల్లో మాత్రమే సాగైంది. ఇక వేరుశనగ విత్తుకునేందుకు అవనువైన సమయం దాటిపోతోంది. జులై 15వ తేదీ వరకు సరైన సమయంగా రైతులు భావిస్తారు. ఆపైనా వేసినా దిగుబడి సరిగా రాదన్న రైతులు భావిస్తుంటారు. అయితే వ్యవసాయ శాస్త్రవేత్తలు మాత్రం ఆగస్టు మొదటి వారం వరకు విత్తుకునేందుకు అనువైన సమయమని చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమే వర్షాభావం కారణంగా రైతులు సకాలంలో విత్తనం విత్తుకునేందుకు అనువైన పరిస్థితులు నెలకొనలేదు.

చేనేతకు ప్రభుత్వం చేయూత

◆ నేతన్న నేస్తం కింద 9150 మందికి లబ్ధి ◆ కలెక్టర్ ఎం.గౌతమి

నేతన్న నేస్తం మెగా చెక్కును అందిస్తున్న కలెక్టర్‌ఎం.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

చేనేత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలూ చేపట్టి చేనేతరంగానికి చేయూతనిస్తున్నట్లు కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. శుక్రవారం నాడు జిల్లా స్థాయి వైఎస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమాన్ని అనంతపురం కష్ణ కళామందిరం రెవెన్యూ కళ్యాణమండపంలో నిర్వహించారు. చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి నేతన్న నేస్తం ఉపయోగపడుతుందని చెప్పారు. జిల్లాలో 2023- 24 సంవత్సరానికి ఐదో విడతగా నేతన్న నేస్తంకు సంబంధించి 9150 మంది అర్హులైన చేనేత కార్మికులకు రూ.21.96 కోట్లను ప్రభుత్వం వారి ఖాతాల్లోకి జమ చేసిందన్నారు. చేనేత అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటును అందిస్తోందని చెప్పారు. ప్రతి శనివారం జిల్లా అధికారులు, ఉద్యోగులు చేనేత దుస్తులు ధరించే విధంగా ప్రత్యేక సర్క్యులర్‌ను జారీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం లబ్ధిదారులకు నేతన్న నేస్తం మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ హరిత, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీమ్ అహ్మద్, ఎడిసిసి బ్యాంక్ ఛైర్మన్ లిఖిత, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ మంజుల, సిడబ్ల్యుసి ఛైర్మన్ మేడా రామలక్ష్మి, ఉరవకొండ ఎంపిపి చందా చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

24న చలో విజయవాడ

ఆవాజ్ జిల్లా కార్యదర్శి ముస్కిన్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ముస్లిం, మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోరుతూ ఆవాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆవాజ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి, ముస్కిన్ తెలిపారు. శుక్రవారం నాడు ఆవాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన రాష్ట్ర బడ్జెట్‌లో మైనార్టీలకు నిధులు కేటాయించాలన్నారు. వాటి పరిరక్షణ కోసం సబ్‌ప్లాన్ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో ముస్లిం మైనార్టీలకు 10 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలన్నారు. అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములు ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వాటిని పరిరక్షణకు ప్రత్యేక చట్టం అమలు చేయాలన్నారు. ముస్లిములకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కమ్యూనిటీ హాలు, షాది ఖానాలకు స్థలాలను కేటాయించి, ప్రభుత్వమే నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రతి మండలానికి ఒక ఉర్దూ మోడల్ స్కూల్, ప్రతి నియోజకవర్గానికి ఒక ఉర్దూ కళాశాల, ప్రతి జిల్లాకి ఒక ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేసి ఉర్దూ భాషాభివద్ధికి ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దులహన్ పథకం ద్వారా ప్రతి ముస్లిం మహిళకు వివాహానికి విద్యార్హతతో నిమిత్తం లేకుండా కనీసం రూ.లక్ష కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ల కోసం 24వ తేదీన విజయవాడలోని అలంకార్ థియేటర్ వద్ద ధర్నా చౌక్‌లో ఆవాజ్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముస్లిం, మైనార్టీలు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

దీక్షలో కూర్చొన్న మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు

కార్మికులకు 'కాలవ' మద్దతు

రాయదుర్గం : పట్టణంలోని మున్సిపల్ కార్యాల యం వద్ద కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు శుక్రవారం టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మద్దతు తెలిపారు. దీక్షా శిబిరం వద్ద కాలవ మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు నాగరాజు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్లు మహబూబ్ బాషా, వెంకటేశులు, మాజీ కౌన్సిలర్లు హనుమంతు, పురుషోత్తం, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ పాల్గొన్నారు.

మణిపూర్ కామాంధులను ఉరితీయాలి

ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు

ర్యాలీ నిర్వహిస్తున్న ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థినులు

ప్రజాశక్తి-గుంతకల్లు

మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడంతో పాటు అత్యాచారం చేసిన కామాంధులను ఉరితీయాలని ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో విద్యార్థినులతో కలిసి శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు సావిత్రి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ మాట్లాడుతూ మణిపూర్‌లో రెండు నెలల నుంచి మహిళల పట్ల హింసలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. మే 5న అక్కడ కొంతమంది యువకులు ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి వీధుల వెంబడి నడిపించి అత్యాచారం చేసినా కేంద్రం స్పందించకపోవడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఘటనకు బాధ్యులైన కామాంధులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మణిపాల్‌లో శాంతిని నెలకొల్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకీ, ఐద్వా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, రంగమ్మ, లక్ష్మీబాయి, విద్యార్థినులు లక్ష్మి, షమీనా, రుక్మిణి, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు నైపుణ్యం అవసరం

జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన

అధ్యాపకురాలికి సర్టిఫికెట్ అందజేస్తున్న జెఎన్‌టియు విసి రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

సాంకేతిక విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలు పెంచుకోవాలని జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన పిలుపునిచ్చారు. స్థానిక జెఎన్‌టియు, ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్ కలిసి నిర్వహించిన బూట్ క్యాంపు ఆన్ డ్రోనీ టెక్నాలజీ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ట్రైనింగ్ కార్యక్రమాల వల్ల ఉపాధ్యాయులు తమకున్న విజ్ఞానాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా పెంపొందించుకోవడానికి, విద్యార్థులకు నూతన విషయాలను అర్థమయ్యేలా భోదించడానికి ఇది ఎంతో ఉపయోగపడుతాయన్నారు. రిజిస్ట్రార్ సి.శశిధర్ మాట్లాడుతూ వ్యవసాయానికి ఈ డ్రోన్ టెక్నాలజీ ఉపయోగిస్తున్నారని తెలిపారు. పంట పర్యవేక్షణ, తెగులు నియంత్రణ, నీటి పారుదల, ప్లాట్ విశ్లేషణ, పంట విశ్లేషణలో డ్రోన్‌లను ఉపయోగించవచ్చన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులకు సర్టిపికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ డైరెక్టర్లు బి.ఈశ్వర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.సత్యనారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అరుణకాంతి, సమన్వయకర్తలు కె.కళ్యాణిరాధా, డి.విష్ణువర్ధన్, కె.వి.ఈశ్వర్‌మూర్తి, పీఆర్‌ఓ ఎం.రామశేఖరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భారతి కుటుంబాన్ని ఆదుకోవాలి

కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

భారతిని సన్మానిస్తున్న కెవిపిఎస్‌నాయకులు

ప్రజాశక్తి-శింగనమల

కూలి పనులకు వెళ్తూ.. కష్టపడి పిహెచ్‌డి పట్టా సాధించిన డాక్టర్ సాకే భారతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని నాగలగుడ్డం గ్రామానికి చేరుకుని సాకే భారతిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసురాలిగా సాకే భారతి కూలి పనులు చేస్తూ, భర్త సహకారంతో రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి పట్టా సాధించడం సంతోషకరమన్నారు. అనేక కష్టాలకోర్చితేనే ఈ విజయం వరించిందన్నారు. భారతి కుటుంబ పరిస్థితిని చూస్తే చాలా దయనీయంగా ఉందన్నారు. ఆఖరికి పూర్తిస్థాయిలో ఇళ్లు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. పిహెచ్‌డి పట్టా తీసుకున్నా ఉపాధి లేకపోవడం వల్ల భారతి, తన భర్త శివప్రసాద్ రోజూ కూలి పనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈనేపథ్యంలో భారతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాజకీయాలను పక్కన పెట్టి ఐదెకరాల భూమి, అసంపూర్తిగా ఉన్న ఇంటిని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, భర్తకు పాడి పరిశ్రమ ఏర్పాటు చేసుకునేందుకు రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ఎర్రస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి రాజా, జిల్లా నాయకులు జీవరత్నం, అక్కులప్ప, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును ప్రజలు నమ్మరు : విప్ కాపు

ప్రజాశక్తి-గుమ్మఘట్ట

వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు అండ్ కో ఎన్ని వేషాలు వేసినా, హామీలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆర్.కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటు బుక్‌లెట్(పుస్తకాలు)లను లబ్ధిదారులకు అందజేశారు. టిడిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను మంజూరు చేసేందుకు జన్మభూమి కమిటీ సభ్యులు రేట్లను ఫిక్స్ చేసి ప్రజలను జలగల్లా పీల్చి పిప్పి చేశారని, వైసిపి పాలనలో అర్హులందరికీ నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. సిఎం జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక టిడిపి నాయకులు, ఎల్లో మీడియా విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డి సురేష్‌బాబు, డిప్యూటీ తహశీల్దార్ రఘు, జడ్పిటిసి మహేష్, ఎంసిసి భవాని, వైస్ ఎంపిపి రామకృష్ణారెడ్డి, సర్పంచి ఉమేష్, కెపి దొడ్డి సర్పంచి రమేష్, నాయకులు ఆర్‌టి కాంతారెడ్డి, కాంట్రాక్టర్ సత్యనారాయణరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, ఎంపిటిసి గోవిందు, బేలోడు రామాంజనేయులు, గుమ్మఘట్ట రాజు, సచివాలయ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలో శిథిలావస్థకు చేరిన కొల్లాపురమ్మ దేవాలయం అభివృద్ధికి దేవాదాయ శాఖ నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేయడంతో సిఎం జగన్‌కు స్థానిక ఎస్సీ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపిపి రామకృష్ణారెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచి రమేష్, వైసిపి నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆర్.కొత్తపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు

సమస్యల గుర్తింపునకే మసీదుల పర్యటన

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

వైసిపి నాలుగేళ్ల పాలనలో మైనార్టీల సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించడంతోపాటు మసీదుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే మసీదుల పర్యటనలు చేస్తున్నట్లు మేయర్ మహమ్మద్ వసీం తెలిపారు. శుక్రవారం నగరంలోని మస్జిద్ -ఇ-ఇనాయత్ మస్జిద్‌లో హర్ దిల్ మే వైఎస్ఆర్.. హమ్ సబ్ జగన్ కె సాత్ కార్యక్రమంలో భాగంగా మైనార్టీ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ మత పెద్దలకు వైసిపి ప్రభుత్వంలో మైనార్టీలకు చేకూరుతున్న ఆర్థిక, రాజకీయ లబ్ధిని వివరించారు. అలాగే మసీదుల్లో ఏర్పాటు చేయాల్సిన మౌలిక సదుపాయాలు, మైనార్టీలకు అందుతున్న సంక్షేమ పథకాల్లో మార్పులు, చేర్పులపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీమ్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఫయాజ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా, జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ రిజ్వాన్, నాయకులు ముహెబ్, ఖాజా, రఫీ, మసీదు, ముతవల్లి జీలాన్, మస్జిద్ ఇమామ్, వలివుల్లా, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటం

కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

అనంతపురంలో దీక్షలు చేస్తున్న సిఐటియు, సిపిఎం నాయకులు, మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకూ పోరాటాలు చేస్తూనే ఉంటామని సిపిఎం, సిఐటియు నాయకులు హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండోరోజు కూడా కొనసాగాయి. మున్సిపల్ రెగ్యులర్ కార్మికులకు సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజినీరింగ్ కార్మికులకు జీవో ఎంఎస్.7 ప్రకారం స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాలు అమలు చేస్తూ హెల్త్ అండ్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఎన్ఎంఆర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మలేరియా కోవిడ్ గార్బేజ్ కార్మికులను అవుట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని, ఇపిఎఫ్, ఇఎస్ఐలో ఉన్న తప్పులను సవరించి, ఏజెన్సీ అధికారిణి ఏర్పాటు చేయాలని, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి, 60 సంవత్సరాల పేరుతో తొలగించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉపాధి కల్పించాలని, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు డెత్ బెనిఫిట్స్ ఇవ్వాలని, మహిళా కార్మికులు పనిచేసే ప్రదేశాల్లో సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని, పెరిగిన నగర జనాభా, విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, కార్మికులందరికీ పనిముట్లు రక్షణ పరికరాలు సకాలంలో మెనూ పద్ధతిలో అందివ్వాలడిమాండ్ చేశారు. ఆయా సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 27న మున్సిపల్ కార్యాలయాలను ముట్టడించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం న్యూ టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్వి.నాయుడు, సిఐటియు న్యూటౌన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.గురురాజ, మూర్తుజ, ఓల్డ్‌టౌన్ నగర ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, ఓల్డ్‌టౌన్ ఉపాధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, మెడికల్ రెప్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేంద్ర, మంజునాథ్, గ్రామపంచాయతీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, భగత్‌సింగ్ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌టిఆర్.శీనా, ఆటో యూనియన్ న్యూటౌన్ నగర అధ్యక్షులు ఆదినారాయణ, ఉపాధ్యక్షులు రామలింగారెడ్డి, కెవిపిఎస్ నగర అధ్యక్షులు బి.అక్కులప్ప, ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మధు, అనంతపురం జిల్లా అధ్యక్షులు ఎం.నల్లప్ప, పారిశుధ్య మున్సిపల్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ, కోశాధికారి బత్తల ఆదినారాయణ, నగర అధ్యక్ష, కార్యదర్శులు బండారు ఎర్రిస్వామి, సాకే.తిరుమలేశు, ఉపాధ్యక్షులు శేషేంద్రకుమార్, సహాయ కార్యదర్శి బత్తల.ఆదినారాయణ,కోశాధికారి లక్ష్మీనరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని సిఐటియు అనుబంధ సంస్థ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు విమర్శించారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు మద్దతు పలికారు. శిబిరంలో నాయకులు బైఠాయించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకుడు ఎం.ఆది, సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, సిఐటియు మండల అధ్యక్షుడు ఎం.మల్లేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె. సూర్యనారాయణ ఎన్.రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు కె.మహేష్, సహాయ కార్యదర్శి టి.సుంకన్న, కోశాధికారి బాల రంగన్న, నాయకులు ఈశ్వరయ్య, మున్సిపల్ ఇంజినీరింగ్ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ నాయకులు ఎస్. రాజా మురళి, నరసింహ, రామకృష్ణ, బాబా, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : సిఎం జగన్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిఐటియు నాయకులు జగన్మోహన్‌రెడ్డి, ఉమాగౌడ్ హెచ్చరించారు. స్థానికపాత మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు రెండోరోజు శుక్రవారం కూడా కొనసాగాయి. వీరికి సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు రామాంజనేయులు, నరసింహరాజు, హుస్సేన్, అప్ప నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలి

కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

గుంతకల్లు : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున కార్మికుల సంఖ్య పెంచి పారిశుధ్య పనుల మెరుగుక కృషి చేయాలని సిపిఎం నాయకులు సూచించారు. ఈమేకు పట్టణంలో మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జునను కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కావున పారిశుధ్య కార్మికులను అందంగా తీసుకుని పట్టణంలోని అన్నివార్డుల్లో పారిశుధ్య పనులను చేయించాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం పట్టణ కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, మారుతీప్రసాద్, రాముమనాయక్ తదితరులు ఉన్నారు.

గర్భిణులకు పూలు, పండ్లు పంపిణీ

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు కౌన్సిలర్ బి.లక్ష్మీరాణి శుక్రవారం పసుపు, కుంకుమ, పూలు, పండ్లను అందజేశారు. పట్టణంలోని స్లీపర్స్ కాలనీ, న్యూ సిపిఐ కాలనీ, ఆర్ఎస్ లోని చంద్రబియ నగర్ ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు విద్యా సామగ్రి (ప్రీ స్కూల్ కిట్లు) అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు బి.రమేష్‌రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు గంగాదేవి, సరస్వతి, మహాలక్ష్మి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యల ఏకరువు

శెట్టూరు : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు సమస్యలపై ఏకరువు పెట్టారు. ముందుగా సంబంధిత అధికారులు శాఖలవారీగా ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం సభ్యులు పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా జగనన్న 10 లేఔట్లు, కాలనీలకు బోర్లు వేయించామన్నారు. కాగా చర్లపల్లి పాఠశాలలో ప్రహరీ నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందని, పూర్తి చేయాలని ఎంపీటీసీలు కోరారు. వీటితోపాటు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఈ సమావేశంలో జడ్పిటిసి మంజునాథ్, మార్కెట్ యార్డు ఛైర్మన్ తిమ్మరాజమ్మ, ఎంపిడిఒ మైథిలి, తహశీల్దార్ ఫణికుమార్, ఎస్ఐ యువరాజ్, ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

పశు కిసాన్ క్రెడిట్ కార్డుపై అవగాహన కల్పించాలి

పుట్లూరు : గ్రామాల్లో చేయూత, ఆసరా పథకం కింద లబ్ధిపొంది పశు సంపద ఉన్న మహిళలకు పశుకిసాన్ కార్డు ఇచ్చేందుకు అవగాహన కల్పించాలని ఎంపిడిఒ యోగానందరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, పశుసంవర్ధక శాఖ, వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా పశుకిసాన్ క్రెడిట్ కార్డు ఇప్పించడం ద్వారా రూ.50వేల నుంచి రూ.లక్ష వరకూ పశుసంపద, పశుపోషణ నిమిత్తం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం వెంకటరామిరెడ్డి, పశువైద్యాధికారిణి నాగసువర్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల శుభ్రతపై దృష్టి

అనంతపురం కార్పొరేషన్ : నగరంలో ఖాళీ స్థలాల శుభ్రతపై దృష్టి సారించాలని మేయర్ మహమ్మద్ వసీం సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని 38 డివిజన్ పరిధిలోని సాయిబాబా గుడి వెనుక వైపు ఉన్న ముళ్లకంపలను తొలగించడంతోపాటు డ్రెయినేజీల్లో పూడికతీత పనులను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని కాలువల్లో నీరు సాఫీగా సాగాలంటే పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సైఫుల్లా, జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ రిజ్వాన్, వైసీపీ నాయకులు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పంటకూ ఈక్రాప్ బుకింగ్

అనంతపురం : ఖరీఫ్-2023లో జిల్లాలో రైతులు సాగు చేసిన ప్రతి పంటనూ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఈక్రాప్ బుకింగ్ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ సూచించారు. శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో ఈక్రాప్ బుకింగ్‌పై జిల్లాస్థాయి శిక్షణ ఇచ్చారు. ఈశిక్షణలో ఈ-పంటలో సర్వే నెంబర్ జియో ట్యాకింగ్‌పై శిక్షణ ఇచ్చారు.

23న ఎన్‌జిఒ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ

అనంతపురం : జిల్లాకేంద్రంలోని టవర్ క్లాక్ సమీపంలో నూతనంగా నిర్మించనున్న ఎన్‌జిఒ కార్యాలయ నిర్మాణానికి ఈనెల 23న భూమిపూజ చేయనున్నట్లు ఎన్‌జిఒ నగర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క సభ్యుడూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మాతాశిశు మరణాల నియంత్రణ అందరి బాధ్యత

అనంతపురం : మాతాశిశు మరణాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నోడల్ అధికారిణి డాక్టర్ సుజాత అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యుగంధర్ ఆదేశాల మేరకు నగరంలో డాకర్టర్లు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశుమరణాలను పూర్తిగా నివారించాలన్నారు. ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదదన్నారు. ఏ బిడ్డ జన్మిస్తూ మరణించకూడదన్నారు. ఇందుకు వైద్యసిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మశ్రీ, శంకర్‌నారాయణ, అరుణలత, 108 సంజీవరెడ్డి, కష్మన్న, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Hon'ble 1st Addl. Junior Civil Judge: Ananthapuramu

I.A.No.252/2021 in O.S.No.1024/2021

Between:

A.K. Kavi Rajan ...Plaintiff/Petitioner

And

Purewinn Agro Pvt Limited and peoples Grand Mart Limited, rep by its Represented by its Managing Director M.C. Ravi.

...Defendant/Respondent

NOTICE TO DEFENDANT/RESPONDENT

Purewinn Agro Pvt Limited and peoples Grand Mart Limited, rep by its Represented by its Managing Director M.C.Ravi S/o Late M.C. Chengappa "Peoples Grand Mart", Pure Organic Products available" D.No.6-2-423-4, Vs Enclave, NH Bypass Road, Anantapuramu-515004, Native of Gangavaram, Palamaneru Mandal, Chittoor Dist.

ఇందుమూలముగా తెలియజేయడం ప్రతివాది హాజరు నిమిత్తం పై కోర్టు నందు 31-08-2023 వ తేదిన వాయిదా ఉన్నది. కావున పై తేది రోజు ఉదయం 10.30 గం॥లకు స్వతహా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలయును. లేనియెడల కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

L.Prabhakar Reddy
Advocate
Ananthapuramu.

పెన్నఅహోబిలంలో టెండర్లు రద్దు చేయాలి

ఉరవకొండ : మండల పరిధిలోని పెన్నఅహోబిలంలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి సంబంధించి తలనీలాలు, కొబ్బరికాయలకు సంబంధించి ఈనెల 18న నిర్వహించిన టెండర్లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ పలువురు వేలంపాటదారులు శుక్రవారం ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా టెండర్లదారులు మాట్లాడుతూ టెండర్లలో అనేక అవకతవలు, అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. టెండర్లు జరిగి మూడు రోజులు కావస్తున్నప్పటికీ ఇఒ టెండర్లను రద్దు చేస్తున్నట్లుగానీ, డబ్బు చెల్లించని వారిని డిఫాల్ట్ చేస్తున్నట్లుగానే ప్రకటించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. వెంటనే ఇఒపై చర్యలు తీసుకుని టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వేలంపాటిదారులు శ్రీనివాసులు, మారెన్న, మణికంఠ, నానీ, మహేష్, సాకే వసంత, మీనుగ.రమేష్, రామాంజనేయులు, తిరుమలేష్, పెద్దన్న, విజయ్, రంగనాథ, మహేష్‌తో పలువురు పాల్గొన్నారు.

విఆర్‌ఎల దీక్షలకు సిపిఎం సంఘీభావం

దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఇందులో భాగంగా దీక్షా శిబిరంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు బైఠాయించి మద్దతు పలికారు. వీరితోపాటు తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషా దీక్షా శిబిరంలో బైఠాయించి విఆర్‌ఎలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ మాట్లాడుతూ వీఆర్‌ఏలతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటోందన్నారు. పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నామినీగా పనిచేస్తున్న విఆర్‌ఎలను రెగ్యులర్ చేయాలన్నారు. రికవరీ చేసిన టిఎ, డిఎలను తిరిగి విఆర్‌ఎలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిఎతో కూడిన వేతనాన్ని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, సిఐటియు మండల అధ్యక్షుడు ఎం.మల్లేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, మండల విఆర్‌ఎల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చిరంజీవి, నారాయణస్వామి, నాయకులు సుధాకర్‌బాబు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో కొత్తకోట ఖాసీం

నారా లోకేష్ వాలంటరీ ఆర్గనైజేషన్ ద్వారా విస్తృత సేవలు

ప్రజాశక్తి-అనంతపురం

సమాజానికి తనవంతు సేవ చేయడంతో నగరానికి చెందిన నారా లోకేష్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధినేత కొత్తకోట ఖాసీం ముందుంటున్నారు. అతి సాధారణ పేద కుటుంబం నుంచి వచ్చినా ఆలోచనలు ఉన్నతంగా ఉండటంతో పేదలకు అనేక సేవలు చేస్తున్నారని మిత్రులు కొనియాడుతున్నారు. నారా లోకేష్ ట్రస్టు ద్వారా అందిస్తున్న సేవల గురించి కొత్తకోట ఖాసీం ప్రజాశక్తితో వివరించారు. అనేక కష్టాలను ఎదుర్కొని జీవితంలో నిలదొక్కుతున్న తాను ప్రజల కష్టాలను అర్థం చేసుకోగలనన్నారు. విడపనకల్లు మండలం కొత్తకోట గ్రామానికి చెందిన తాను అనంతపురంలో స్థిరపడినట్లు చెప్పారు. సాధారణ స్థాయి వ్యాపార కుటుంబం కావడంతో విద్యను అంతగా అభ్యసించలేకపోయానన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరమైనా తనవంతు కుటుంబ భారం మోసేందుకు సిద్ధపడి రూ.5 పనికి వెళ్తూ పెయింటింగ్ పనితో జీవితం ప్రారంభించినట్లు తెలిపారు. రూ.5తో ప్రారంభమైన జీవితం రూ.250 దినకూలీ వరకూ నడిచిందన్నారు. తర్వాత కేశవరెడ్డి ఇచ్చిన పెంటింగ్‌తో తాను మొట్టమొదటిగా వ్యాపారం జీవితంలో అడుగుపెట్టానన్నారు. ప్రజల సహకారం, ఆదరణతో రాంనగర్‌లో 'కెకె పెయింట్స్' దుకాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అప్పటి నుంచి వెనుదిరగలేదన్నారు. ఇదేక్రమంలో తనవంతుగా సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో నందమూరి తారకరామారావుపై ఉన్న మక్కువ, తెలుగు మీది మమకారంతో చంద్రబాబు నాయకత్వం నచ్చి నారా లోకేష్ వాలంటరీ ఆర్గనైజేషన్ నెలకొల్పామన్నారు. నిరుపేదలకు నిత్యావసరాలు, ఉచితంగా మందులు, చదువు, పెళ్లిళ్ల వంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో ట్రస్టు ద్వారా ఎంతోమందిని ఆదుకున్నట్లు చెప్పారు. ట్రస్టు ద్వారా తాము అందిస్తున్న సేవలను టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, నారా లోకేష్ అభినందించినట్లు చెప్పారు. జిల్లాలోనూ ప్రధాన నాయకులు జెసి దివాకర్‌రెడ్డి, ప్రభాకర్‌చౌదరి పలువురు రాజకీయ ప్రముఖులు కొనియాడారన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న జెసి పవన్, కొత్తకోట ఖాసీం

ప్రజల కోసమే 'జగనన్న సురక్ష'

నార్పలలో మహిళతో మాట్లాడుతున్న సాంబశివారెడ్డి

ప్రజాశక్తి-నార్పల

పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా..లేదా.. అని తెలుసుకోవడానికే సిఎం జగన్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు సుల్తాన్‌పేటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఇఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్, మండల కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, ఎంపిపి నాగేశ్వరరావు, జెడ్పిటీసీ నాగరత్నమ్మ, సింగిల్‌విండో ప్రెసిడెంట్ లోకనాథ్‌రెడ్డి, అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, వైస్ ఎంపిపి వెంకటలక్ష్మి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, శివయ్య, వెంకటరామిరెడ్డి, రాజారెడ్డి, మల్లికార్జునరెడ్డి, రంగారెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : పార్టీలకతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. మండలంలోని లచ్చానుపల్లిలో సర్పంచి మజ్జిగ గోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గుంతకల్లు మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ నైరుతీరెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జి.మల్లికార్జున క్యాన్సర్‌తో మృతిచెందడంతో భార్య జి.రామలక్ష్మికి రూ.10వేలు ఆర్థికసాయం చేశారు. అలాగే రంగమ్మకు రూ.5వేలు, నాగేంద్రకు రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాండ్లపాటి విశాలాక్షి, మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ సి.సునీలాయాదవ్, వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ జి.గోవర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు కె.మధుసూదన్‌రెడ్డి, నాయకులు వై.సుభాష్‌రెడ్డి, గురుప్రసాద్, బి.రమేష్‌రెడ్డి, వై.రామిరెడ్డి, డి.లింగన్న, న్యాయవాది తిమ్మారెడ్డి, మారా రామకృష్ణ, నాగేంద్ర, వాల్మీకి శివ తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి అని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంకంపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.ఓబులేసు, ఎంపిడిఒ రామచంద్ర, హౌసింగ్ ఎఇ శివారెడ్డి, వ్యవసాయ అధికారి పృథ్వీసాగర్, విద్యుత్‌శాఖ అధికారి గంగాధర్, ఎంపిటిసిల జిల్లా అధ్యక్షుడు, ఎంపిపి పెద్దన్న, సింగిల్‌విండో అధ్యక్షులు శివలింగప్ప, కన్వీనర్ శ్రీనివాసులు, జి.శ్రీనివాసులు, అంకంపల్లి సర్పంచి రుద్రప్ప, ఎంపిటిసి ప్రభావతి, శ్రీనివాస్‌రెడ్డి, నరిగన్న, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా సాయం అందజేత

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని 4వ వార్డులో గత నెల పిడుగుపాటుతో మృతిచెందిన నారాయణరెడ్డి కుటుంబానికి శుక్రవారం వైఎస్ఆర్ బీమా ద్వారా మంజూరైన రూ. 5 లక్షల చెక్కును అతడి భార్య కృష్ణవేణికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి, ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, వైస్ ఛైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్‌పర్సన్ కాపు భారతి, స్థానిక వార్డు సభ్యులు శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత : ఎమ్మెల్యే పెద్దారెడ్డి



ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

ప్రజాశక్తి తాడిపత్రి

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్య, వైద్యానికి సిఎం జగన్ ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రధాన రహదారిపై రూ.80లక్షలతో నూతనంగా నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధికి విద్య, వైద్యరంగాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఇది గుర్తించిన సిఎం జగన్ వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి, వైసిపి నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, ఓబులరెడ్డి, కాంట్రాక్టర్ రామకృష్ణారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రైలు కిందపడి గుర్తుతెలియని మహిళ మృతి

తాడిపత్రి రూరల్ : రైలు కిందపడి గుర్తు తెలియని మహిళ (35) మృతిచెందిన ఘటన శుక్రవారం తాడిపత్రి మండల పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు.. శుక్రవారం మధ్యాహ్నం మండల పరిధిలోని చల్లవారిపల్లి రైల్వే ట్రాక్‌పై మహిళ మృతి చెంది ఉండటాన్ని రైల్వే సిబ్బంది గుర్తించారు. అయితే వివరాల కోసం ఆరాతీయగా లభ్యం కాలేదన్నారు. దీంతో గుర్తుతెలియని మహిళ మృతిచెందినట్లు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మతురాలి ఆచూకీ తెలిసిన వారు గుత్తి రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

వివాహిత ఆత్మహత్య

యాడికి : మండలంలోని రాయలచెరువు గ్రామానికి చెందిన నన్నే సాహెబ్ భార్య హుస్సేన్‌బీ (27) శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పైకప్పునకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. చుట్టు పక్కల నివాసముంటున్న వారు గమనించి కాపాడేలోపు అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. నాలుగు నెలల గర్భంతో ఉన్న హుసేన్‌బీ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆరోగ్యం కుదుట పడటం కోసం రూ.వేలు ఖర్చు పెట్టినా ఫలితం లేకుండా పోయింది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన

ఆత్మకూరు : లింగ వివక్ష నిర్మూలనపై శుక్రవారం మండల పరిధిలోని డికె తండా గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ యువతీ, యువకులకు వయస్సు వచ్చిన తర్వాతే వివాహం చేయాలన్నారు. కాగా లింగ నిర్ధారణ చట్టం-1996 ప్రకారం భ్రూణహత్యలకు పాల్పడితే జైలుశిక్షతోపాటు జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దయాకర్, ఎంపిహెచ్ ఇఒ నాగేశ్వరయ్య, సిహెచ్ఒ శమీమ్ తారా, పీహెచ్ ఎన్ తులశమ్మ, కంటి పరీక్షల నిపుణుడు బాల వెంకటరమణ, ఎఎన్ఎం లక్ష్మీ, నవత పాల్గొన్నారు.

ఎంపిడిఒకు సన్మానం

ఉరవకొండ : మండల ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన వరలక్ష్మిని జడ్పిటిసి ఎసి పార్వతమ్మ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఒడి చెరువు నుంచి ఉరవకొండకు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అడ్మినిస్ట్రేషన్ అధికారి జయరాములు, మాజీ ఎంపిపి ఎర్రిస్వామి, వైసిపి నాయకులు ఓబన్న, తిరుపాల్‌శెట్టి, ఏసీ పవన్, తదితరులు ఉన్నారు.

చేనేతలకు సిఎం కొండంత అండ

ఉరవకొండ : వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం ద్వారా సిఎం జగన్ చేనేత రంగానికి చేయూతనిస్తూ కొండంత అండగా నిలిచారని చేనేత కార్మికులు అన్నారు. 'వైఎస్ఆర్ నేతన్న నేస్తం' 5వ విడత రూ.24 వేల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిన సందర్భంగా శుక్రవారం పట్టణంలో చేనేత కార్మికులు సంబరాలు చేసుకున్నారు. ముందుగా సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి చందా చంద్రమ్మ, ఎంసి నాగభూషణం, నిమ్మల వెంకటరమణ, కరూరు వెంకటేష్, కాసుల అంజి, లక్కా ఎర్రిస్వామి, బీరే శివ, రఫిక్, అమర్నాథ్‌రెడ్డి, ఆంజనేయులు, ఆర్‌సి ప్రసాద్, కుర్ని ఎర్రిస్వామి, రాము, అంజి, శంకర, సుదర్శన్, వెంకటేష్, చంద్ర, గోపాల్, శ్రీధర్, కొత్త వెంకటేష్, ధనుంజయ, సుధాకర్, చేనేత కార్మికులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు కెసి.నారాయణ వర్ధంతి

గుంతకల్లు : జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్, శ్రీ శంకరానందగిరి స్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ మాజీ కరస్పాండెంట్ కేసీ.నారాయణ ప్రథమ వర్ధంతిని శనివారం నిర్వహించనున్నట్లు ఆయన తనయులు కెసి.మారుతీప్రసాద్, టిడిపి జిల్లా నాయకుడు కెసి.హరికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, నాన్న అభిమానులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, మిత్రులందరూ తరలివచ్చి నివాళులర్పించాలన్నారు.

పౌష్టికాహారం, పారిశుధ్యంపై అవగాహన

ఉరవకొండ : మండల పరిధిలోని రాకెట్ల అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామీణ ఆరోగ్య పౌష్టికాహార, పారిశుధ్యంపై వైద్య సిబ్బంది శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిహెచ్ఒ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, సచివాలయ ఎఎన్ఎం పద్మావతి, సిఐ భగవాన్‌దాస్, అంగన్‌వాడీలు అన్నపూర్ణ, చంద్రకాంతమ్మ, రామాంజినమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరానికి స్పందన

గుత్తి : గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల, సక్షం స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా కడపకు చెందిన పుష్పగిరి కంటి వైద్యశాల కంటి వైద్య నిపుణులు దాదాపు 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 100 మందిని కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ గజ్జల రఘునాథ్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ వికె.శ్రీవాణి, ప్రిన్సిపాల్ సురయా, ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్‌పై ప్రాసిక్యూషన్ జీవో సిగ్గుచేటు

అనంతపురం : ప్రజల వ్యక్తిగత సమాచారం విషయంలో కొందరు వాలంటీర్లు చేస్తున్న తప్పిదాలను జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ప్రశ్నిస్తే వైసిపి ప్రభుత్వం ప్రాసిక్యూషన్ జీవో జారీ చేయడం సిగ్గుచేటని ఆపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జయరామ్‌రెడ్డి, ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం స్థానిక సప్తగిరి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్‌ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక సీఎం జగన్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని ధ్వజమెత్తారు. ప్రజల ప్రయివేట్ డేటాను అడిగే హక్కు ఎవరికీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సంజీవరాయుడు, జయమ్మ, రాపా ధనంజయ, కిరణ్‌కుమార్, అవుకు విజయ్‌కుమార్, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శి రొళ్ల భాస్కర్, ఇమామ్‌హుస్సేన్, దరాజ్ బాషా, ఆకుల అశోక్, వీర మహిళ దాసరి అనిత, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, నౌషాద్, విజయ్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

అనంతపురం : బ్రాహ్మణపల్లి దగ్గర ఉన్న ఎన్‌సిసి క్యాంపులో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం అగ్నిమాపక కేంద్ర అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ కె.పి లింగమయ్య అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే అనంత

అనంతపురం : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని 33వ డివిజన్‌లో బంజారా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయక్‌నగర్‌లో నిరుపేదలు ఎక్కువగా ఉన్నారన్నారు. గతంలో తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఎంపీ నిధులతో నాయక్‌నగర్‌లో అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. చాలారోజులుగా ఇక్కడ కమ్యూనిటీ హాల్ కావాలని అడుగుతున్నారని, ఆ కల నేడు సాకారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు సాకే చంద్రశేఖర్, కమల్‌భూషణ్, బాలాంజనేయులు, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, సచివాలయం సెక్రటరీలు అలివేలు, కల్యాణి, మనీషా, రంగస్వామి, మోనిక, పెద్దక్క, యాగంటయ్య, మంజు, కిషోర్, బంజారా నేతలు జయరాంనాయక్, చంద్రాబాయి, కిరణ్‌కుమార్‌నాయక్ పాల్గొన్నారు.